**మార్చ్ 08, 2018**

## ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ పై భారతీయ రిజర్వు బ్యాంకు జరిమానా విధింపు

భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్.బి.ఐ) ద్వారా పేర్కొన్న లైసెన్సింగ్ షరతులలో ఒక దానిని పాటించనందుకు, భారతీయ రిజర్వ్ బ్యాంకు, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ పై మార్చ్ 01, 2018 న రూ. 1 మిలియన్ జరిమానా విధించింది. ఈ జరీమానా బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 లోని సెక్షన్ 47A(1)(c) తో కలిపి, సెక్షన్ 46(4)(1) లోని అధికారాలను వినియోగించుకొని, విధించడం జరిగింది.

ఈ చర్య, మార్గదర్శకాలను/ఆదేశాలను బ్యాంకు పాటించనందుకు మాత్రమే తప్ప, వినియోగదారుల ఏ లావాదేవీ లేదా ఒప్పందం యొక్క చెల్లుబాటు మీద ప్రభావం కలిగి ఉండదు.

**నేపథ్యం**

ఆర్బిఐ ముందస్తు అనుమతి లేకుండా మ్యూచువల్ ఫండ్ యూనిట్లు, పెన్షన్ ప్రొడక్ట్స్, ఇన్సూరెన్స్ ప్రొడక్ట్స్, మరియు పోర్టుఫోలియో మానేజిమెంట్ సర్వీసులను/కార్యకలాపాలను చేపట్టినట్లు బ్యాంకు తెలియపర్చింది. ప్రాప్తించిన సమాచారం/దస్తావేజుల ఆధారంగా, లైసెన్స్ ఇచ్చే సమయంలో విధించిన షరతులను పాటించడంలో విఫలమైనదన్న ఆరోపణల పై, జరీమానా ఎందుకు విధించకూడదు అని బ్యాంకుకు నోటీసు జారీ చేయడం జరిగింది.

బ్యాంకు ఇచ్చిన లిఖిత సమాధానం, వ్యక్తిగత విచారణలో మౌఖిక నివేదనలను పరిగణించిన అనంతరం, ఆర్.బి.ఐ ఆదేశాలు/మార్గదర్శకాలు పాటించడంలో బ్యాంకు విఫలమైనదన్న ఆరోపణలు వాస్తవమని నమ్ముతూ, జరీమానా విధించాలని నిర్ధారణకు రావడం జరిగింది.

**జోస్ జె. కట్టూర్**

చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2017-2018/2395**